# వన్యజాతి, సాగు మొక్కలు

1. మానవుని నుంచి రక్షణ పొందకుండా తమంతటి తామే జీవించ గలిగే మొక్కలను ఏమంటారు?

జ. వన్యజాతి మొక్కలు

2. మానవుడు ప్రతి సంవత్సరం విత్తనాలు చల్లి, సాగుచేసి పెంచే మొక్కలను ఏమంటారు?

జ. సాగు మొక్కలు లేదా పంట మొక్కలు

3. పంట మొక్కలతో పాటు పోటీ పడి పలంలో పెరిగే మొక్కలు?

జ. కలుపు మొక్కలు

4. జలమయ, ఆమ్లమయ నేలలు, పొడిగా ఉండే వాతావరణంలోను పెరగ గలిగే మొక్కలు ?

జ. వన్యజాతి మొక్కలు

5. ప్రస్తుతం సాగులో ఉన్న పంట మొక్కల పూర్వీకులు ?

జ. వన్యజాతి మొక్కలు

6. మన రాష్ట్రంలో అధికంగా సాగులో ఉన్న పంట?

జ. వరి

7. ఆసియాలో పండించే వరి శాస్త్రీయ నామం?

జ. ఒరైజా సటైవా

8. వన్యజాతి వరి మొక్కల సంఖ్య?

జ. 18

9. వరి మొక్క ఏ జాతికి చెందిన మొక్క?

జ. ఒరైజా

10. ఇండియాలో ప్రజాదరణ పొందిన వరి జాతి?

జ. ఒరైజా సటైవ ఇండికా

11. ప్రస్తుతం సాగులో ఉన్న వరి వంగడాల సంఖ్య?

జ. 1300

12. అంతర్జాతీయ వరి పరిశోధనా కేంద్రం ఎక్కడ ఉంది?

జ. మనీలా(ఫిలిప్పైన్స్)

13. ఇండియన్ రైస్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ఎక్కడ ఉంది?

జ. కటక్

14. మన దేశంలో వరి పంటపై పరిశోధన చేసే సంస్థ ఎక్కడ ఉంది?

జ. ఒరిస్సా

15. కొన్ని మొక్కల సమూహం నుంచి రైతు తనకు కావల్సిన లక్షణాలున్న వాటిని ఎంపిక చేసుకోవడమే?

జ. వరణం

16. వరణం ఎన్ని రకాలు?అవి ఏవి?

జ. 2 రకాలు. 1. విశాల వరణం 2. వంశావళి వరణం

17. పురాతన కాలం నుంచి పంట అభివృద్ధికి అవలంభించే పద్ధతి?

జ. విశాల వరణం

18. అనేక మొక్కల సమూహం నుంచి కావాల్సిన మంచి లక్షణాలు ఉన్న మొక్కల విత్తనాలను ఎంచుకొని వాటిని ఆ తర్వాత పంటకు ఉపయోగించే పద్ధతిని ఏమంటారు?

జ. విశాల వరణం

19. మంచి లక్షణాలు ఉన్న మొక్కల నుంచి స్వచ్ఛమైన జాతి మొక్కలు ఉద్భవించే వరకు సంపర్కం చేసే పద్ధతి?

జ. వంశావళి పద్ధతి

SAKSHI

20. పంటల అభివృద్ధికి ఉపయోగపడే సామాన్య విధానం?

జ. సంకరణం

21. ఎక్కువ ప్రసిద్ధి చెందిన సంకర జాతులు?

జ. మామిడి, ఆపిల్, జామ

22. స్థానిక మొక్కల విత్తనాలను సేకరించి భద్రపరచడాన్ని ఏమంటారు?

జ. బీజపదార్థ సేకరణ

23. సంకర జాతి మొక్క తన జనక మొక్క కంటే ఎక్కువగా ఉండే శ్రేష్ఠతను ఏమంటారు?

జ. సంకరతేజం లేదా హెటిరోసిస్

SAKSHI